

నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో
ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365


WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక
సత్య శోధనే మా లక్ష్యం...

రంగారెడ్డి బుధవారం 18-03-2026 సంపుటి: 01 సంచిక : 273 వేల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Ranga Reddy Wednesday 18-03-2026 Volume :01 Issue: 273 Cost: 2 Pages:08 Editor : Katta HimaPavani

రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి
నేటి దర్శిని ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
Contact Number
9059328777

# అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం

## కాబూల్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి




- మంటల్లో చిక్కుకున్న ఆస్పత్రి భవనం
- దాడి ఘటనను తోసిపుచ్చి పాక్ ప్రభుత్వం

**దాడిలో 400 మంది మృత్యువాత**

**కాబూల్,**
అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి చేసిందని.. ఈ దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని తాలిబన్లు ప్రకటించారు. ఈ దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలాఉంటే.. అఫ్గాన్ ప్రభుత్వ ఆరోపణల్ని పాకిస్థాన్ కొట్టిపడేసింది. కాబూల్‌లోని ఏ ఆస్పత్రిని కూడా తాము టార్గెట్ చేసుకోలేదని పేర్కొంది. అఫ్గానిస్థాన్ చెప్పేదాంట్లో నిజాలు లేవంది. ఇదిలావుంటే పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ఘర్షణలు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరుపక్షాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని.. పాక్ సైనికులు జరిపిన కాల్పుల్లో నలుగురు అఫ్గాన్ సైనికులు చనిపోయినట్లు ఆ దేశాధికారులు చెప్పారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే కాబుల్‌లోని ఆస్పత్రిపై వైమానిక దాడికి పాల్పడినట్లు అఫ్గాన్ ఆరోపించింది.'కాబుల్‌లోని డి అడిక్షన్ సెంటర్‌పై పాక్ వైమానిక దళం దాడి చేసింది. ఈ దాడిలో భారీ ప్రాణ నష్టం జరిగింది. చాలా మంది గాయపడ్డారు.

-మిగతా 2 లో



## యుద్ధంలో మాకు ఎవరి సాయం అక్కర్లేదు'..

- అమెరికా చాలా శక్తివంతమైన దేశం
- హర్మోజ్ జలసంధి వ్యవహారం చూసుకుంటాం
- నాటో దేశాలకు తేల్చి చెప్పిన ట్రంప్..!

**వాషింగ్టన్**
హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ విషయంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. 'మాకు ఎవరి అవసరమూ లేదు. అమెరికా శక్తిమంతమైన దేశం. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు. యుద్ధ నౌకలను పంపించాలన్న ట్రంప్ అభ్యర్థనపై నాటో దేశాలు ఆచితూచి స్పందించిన విషయం తెలిసిందే. యుద్ధ నౌకలను పంపే విషయమై చర్చలు జరుగుతున్నాయని యూకే పేర్కొంది. జపాన్ కూడా దాదాపుగా ఇదే ప్రకటన చేసింది. తమకు యుద్ధ నౌకలను పంపే యోచనే లేదని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. అసలు తమను ఈ విషయమై ఎవరూ సంప్రదించలేదని కూడా ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్

-మిగతా 2 లో

# సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ పోయింది

## సీఎం సంతకానికే దిక్కులేకపోతే ఎలా


- ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది నిజం కాదా
- గత గవర్నర్ ప్రసంగాలకు..నేటికి ఏం తేడా
- గవర్నర్ ప్రసంగంలోనే తప్పులు దొర్లితే ఎలా
- ఐటి సెక్రటరీ ఎవరో వారిని తొలగించండి
- ఢిల్లీకి వెళ్లి నిధులు తేకుండా..నిధులు ఇచ్చి వస్తున్నారు
- కాంగ్రెస్ గ్యారెంటీలకు..ప్రభుత్వానికి జీరో వాల్యూ
- ధన్యవాద తీర్మానంపై ఎందుకు ధన్యవాదాలు తెలపాలి
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ విసుర్లు


**హైదరాబాద్, మార్చి 17 (నేటి దర్శిని):**
తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం నడిచింది. చర్చలో కెటిఆర్ మాట్లాడుతుండగా పలు సందర్భాల్లో మంత్రులు ఆయన ప్రసంగానికి అడ్డుపడ్డారు. ఈ క్రమంలో నేనే రాజు.. నేనే మంత్రి' అని మిడిసిపడ్డ వారు సంపద మూటగట్టుకు పోలేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల హామీ దస్త్రంపై సీఎం సంతకం చేశారని 2023 నాటి గవర్నర్ ప్రసంగంలో ఉంది.

-మిగతా 2 లో



**420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుంది**





## అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం

- సీఎం రేవంత్‌ను తీసుకు వస్తా
- కేసీఆర్‌ను మీరు తీసుకు రావాలి
- మండలిలో మహేశ్ గౌడ్ ఆవేశపూరిత ప్రసంగం

**హైదరాబాద్, మార్చి 17 (నేటి దర్శిని):**
అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం..అందుకు మీరు సిద్దమేనా అంటూ శాసన మండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ చేశారు. మొయినాబాద్ ఫామ్ హౌజ్ డ్రగ్స్ కేసు సిగ్గు చేటని, బిఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. గత పదేళ్లలో గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలు విస్తృతంగా వ్యాపించాయని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులందరూ డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తాను

-మిగతా 2 లో



## కాబూల్ ఆస్పత్రిపై దాడి పిరికిపంద చర్య

- అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి
- పాక్ తీరును తీవ్రంగా తప్పుపట్టిన భారత్

**న్యూఢిల్లీ,**
అఫ్గానిస్థాన్‌లోని కాబుల్ ఆసుపత్రిపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద, అమానుష చర్య అంటూ మండిపడింది. రంజాన్ వేళ ఇలాంటి దాడులకు పాల్పడటం దారుణమని విచారం వ్యక్తంచేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రకటనను విడుదల చేసింది. పాక్ ది అత్యంత పిరికిపంద, అమానవీయ చర్య. ఈ దారుణమైన మారణహోమాన్ని ఒక సైనిక ఆపరేషన్‌గా కప్పిపుచ్చుకునేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోంది. ఇది అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి. ఈ హేయమైన, నిర్లక్ష్యపూరిత చర్య ప్రాంతీయ శాంతి భద్రతలకు ప్రత్యక్ష ముప్పు. సరిహద్దుల ఆవల ఇలాంటి తీవ్రమైన

-మిగతా 2 లో

## ఆ తీయటి గొంతుకలు ..హనీ ట్రాప్

- మోసపోయారో గుల్ల అవుతారు జాగ్రత్త
- అమ్మాయిల పేరుతో సైబర్ మోసాలు
- ప్రజలను హెచ్చరించిన కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్, మార్చి 17 (నేటి దర్శిని):**
మారుతున్న పరిస్థితుల రీత్యా ఒంటరితనానికి అలవాటు పడే యువతను లక్ష్యంగా చేసుకొని సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. ఈ నేపథ్యంలో సైబర్ మోసాలపై ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు హైదరాబాద్ నగర పోలీసులు. ఇందులో భాగంగా 'ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం.. ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా

-మిగతా 2 లో



## అమెరికా, ఇజ్రాయెల్‌పై ప్రతీకారమే లక్ష్యం..


- కాల్పుల విరమణ లేదు..
- మొజ్తాబా ఖమేనీ స్పష్టం

**న్యూఢిల్లీ,**
తమ దేశంపై దాడి చేసిన అమెరికా, ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకోవడమే లక్ష్యం అని ఇరాన్ నూతన సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేని స్పష్టం చేసినట్లు సమాచారం. ఖమేనికి సంబంధించిన వివరాలేవీ తెలియనప్పటికీ.. ఆయన మాత్రం ఇజ్రాయెల్, అమెరికాలపై ప్రతీకారంతోనే ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్‌లపై ప్రస్తుత యుద్ధ సమయంలో అనుసరించాల్సిన విధానంపై జరిగిన ఒక విధానపరమైన సమీక్షా సమావేశం సందర్భంగా ఖమేని ఈ మాటలు చెప్పినట్లు ఇరాన్ అధికార వర్గాలు తెలిపాయి.అయితే, ఈ సమావేశానికి ఖమేని నేరుగా హాజరయ్యారా, లేదా అనే

-మిగతా 2 లో



## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం




- ఫ్తార్ వేడుకలు సామరస్యానికి నిదర్శనం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**హైదరాబాద్, మార్చి 17 (నేటి దర్శిని):**
: జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, సేవాభావం, మానవత్వానికి ప్రతీకమని తెలిపారు.

-మిగతా 2 లో

## రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి బాటలు



- 61 వేల మంది రైతులకు 'ఫార్మర్ కిట్ల' పంపిణీ ప్రారంభం
- రైతు నేస్తం 86వ ఎపిసోడ్ వేదికగా కార్యక్రమం
- ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని రైతులకు పిలుపు
- 20 నుండి 22 వరకు ఘనంగా 'రైతు మహోత్సవం'
- 22న నర్మెట్టలో సీఎం చేతుల మీదుగా రైతుభరోసా విడుదల
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మార్చి 17 (నేటి దర్శిని):**
జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నేడు సచివాలయ ప్రాంగణం నుండి నిర్వహించిన 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్ 86వ ఎపిసోడ్ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంపిక

-మిగతా 2 లో

# భారత్ లక్ష్యంతో "ప్రధాన్ మంత్రి సంసద్ ఖేలో క్రీడా పోటీల పోస్టర్ ఆవిష్కరణ

- బిజెపి రాష్ట్ర నాయకులు పార్లమెంటు కోఆర్డినేటర్ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి





**మిడ్జిల్, మర్చి 17, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):**
మిడ్జిల్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ గారి నేతృత్వంలో నిర్వహించనున్న "ప్రధాన్ మంత్రి సంసద్ ఖేలో" క్రీడా పోటీల పోస్టర్ ఆవిష్కరణతో పాటు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షుడు నరేష్ నాయక్అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు పార్లమెంటు కోఆర్డినేటర్ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి , యువమోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతిలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆలోచనలతో ప్రారంభమైన "సంసద్ ఖేలో" కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించి బలమైన భారత దేశ నిర్మాణానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. పాలమూరు పార్లమెంట్ పరిధిలో నిర్వహించనున్న ఈ క్రీడా పోటీలలో కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, ఖోఖో వంటి క్రీడలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. 16 సంవత్సరాలు పైబడిన యువకులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. మార్చి 9 నుండి 24వ తేదీ వరకు జట్ల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ జరుగుతుందని, అలాగే ఏప్రిల్ 9 నుండి 24వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. కాబట్టి యువకులు మరియు క్రీడాకారులు పెద్ద ఎత్తున ఆన్‌లైన్ ద్వారా జట్లు నమోదు చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్, శేఖర్, నరేష్, మండల ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి. కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చిర్ర శేఖర్ రెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షుడు శేఖర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సహజాది బేగం, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఆంజనేయులు,దేవేందర్, విష్ణు నాయక్,గంగు నాయక్, తదితరులు పాల్గొన్నారు

# మూసీ పునరుజ్జీవంపై బీఆర్ఎస్ విష ప్రచారం: మధుయాష్కి గౌడ్





**ఉప్పల్, మార్చి 17 (నేటి దర్శిని):**
మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారం చేస్తోందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ విమర్శించారు. గోదావరి నీటిని మూసీలోకి తరలించి కాలుష్యాన్ని తగ్గించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తుండగా, ప్రతిపక్షం అడ్డంకులు సృష్టిస్తోందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఉప్పల్ భగాయత్‌లో నిర్మించనున్న మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ స్థలాన్ని మధుయాష్కి గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి కలిసి పరిశీలించారు. కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వం 10 ఎకరాల భూమిని కేటాయించడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ, మల్కాజిగిరి పార్లమెంట్ ప్రాంతంపై సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక శ్రద్ధ ఉందని, అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీహెచ్ఎంసీ నిధులను కాళేశ్వరం ప్రాజెక్టుకు మళ్లించి అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడ్డాక బీఆర్ఎస్ పాలనలో దోపిడీకి ప్రాధాన్యం ఇచ్చారని, కేటీఆర్ నాయకత్వాన్ని కూడా విమర్శించారు. ఉప్పల్ నియోజకవర్గానికి రూ. 260 కోట్లకు పైగా, ఎల్బీనగర్‌కు రూ. 250 కోట్లకు పైగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. మూసీ పునరుజ్జీవం వల్ల ఇళ్లు కోల్పోయే వారికి పునరావాసం కల్పిస్తూ, నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందుకు రూ. 10 వేల కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. ప్రతిపక్షం మంచి పనులను అభినందించాల్సింది పోయి ప్రజల్లో గందరగోళం సృష్టించేలా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆయన మండిపడ్డారు. విదేశీ నగరాల్లో నదుల సుందరీకరణ ఎలా జరిగిందో కేటీఆర్‌కు తెలియదా అని ప్రశ్నించారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఉప్పల్ భగాయత్‌లో కార్పొరేషన్ కార్యాలయం ఏర్పాటుతో ప్రజలకు పౌరసేవలు సులభంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, బొంతు శ్రీదేవి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, రాపోలు రాములు, పావని, ఎల్బీనగర్ నియోజకవర్గంలోని డివిజన్ల అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, దెంది శశిధర్ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ, నేలపాటి రామారావు, గణేష్ నాయక్, దేవాలయ కమిటీల డైరెక్టర్లు కంచర్ల కవిత, నరేష్, చెరుకు భవాని, నాయకులు గణేష్ రెడ్డి, భీమిలి రామకృష్ణారెడ్డి, చెరుకు చిరంజీవి గౌడ్, కొండోజు శ్రీనివాస్, సురేష్ యాదవ్, రేణు గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# ఎండలకు ఊరటనిచ్చిన చల్లని మజ్జిగ

- పంపిణీ చేసిన కృష్ణ గోపాల్ సేవా సమితి..






**ఎల్.బి.నగర్, మార్చి17 (నేటి దర్శిని):**
స్థానికంగా ఎండలు పెరుగుతున్న వేళ ప్రజలకు ఊరటనిచ్చేలా కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2000 మందికి పైగా ప్రజలు పాల్గొని మజ్జిగ సేవను పొందారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, తమ సంస్థ నిత్యం మాధవ సేవలో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. వేడి తీవ్రత మరింత పెరుగుతున్న నేపథ్యంలో ఈ మజ్జిగ సేవను భవిష్యత్తులో వివిధ ప్రాంతాల్లో విస్తరించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సచిన్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, ఈసీ సభ్యులు సునీల్ దరాడే, సురేష్ ధావలే, కె. నాగ్నాథ్ తదితరులు పాల్గొన్నారు. తమ తీరికలేని షెడ్యూల్‌లో కూడా సంస్థ కార్యకలాపాలకు సమయం కేటాయించిన నరోత్తం కుమార్ కు సమితి సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వార్డ్ మెంబర్లకు రెండో విడత శిక్షణ విజయవంతం

- గ్రామాభివృద్ధి, పరిపాలనపై సమగ్ర అవగాహన






**మిడ్జిల్, మార్చి 17, (నేటి దర్శిని ప్రతినిధి):**
మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్లకు నిర్వహించిన రెండో విడత శిక్షణ తరగతులు సోమవారం విజయ వంతంగా ముగిశాయి. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి, పరిపాలన విధానాలు, ప్రజాసేవలో సభ్యుల బాధ్యతలు వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అధికారులు పాల్గొని వార్డు మెంబర్లకు కార్యాచరణలో పాటించాల్సిన మార్గదర్శకాలను వివరించారు. శిక్షణ ద్వారా సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అవగాహన పొందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వార్డు మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి శిక్షణ పొందిన సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. చివరి రోజు శిక్షణను పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ నిర్వహించారు.'

# గ్రామీణ అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీ తోనే మాత్రమే సాధ్యం

- బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి



**మిడ్జిల్, మార్చి 17, (నేటి దర్శిని ప్రతినిధి):**
మిడ్జిల్ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో చిల్వేర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఐఖ అరుణమ్మ సహకారంతో సీసీ రోడ్డు మంజూరైంది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి పాల్గొని సీసీ రోడ్డు యొక్క నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈరోజు గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయంటే కేవలం బిజెపి నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం వల్ల మాత్రమే సాధ్యం అని ఆయన అన్నారు. కావున భవిష్యత్తులో డబల్ ఇంజన్ సర్కార్ మన తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం రాబోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్, శేఖర్, నరేష్, మండల ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఆంజనేయులు చిల్వేర్ గ్రామ ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, రామ్మోహన్, ప్రేమ్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం....


- ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్..



**ఆమనగల్,మార్చి17(నేటి దర్శిని ప్రతినిధి);**
ఆమనగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ అన్నారు. మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ మాట్లాడుతూ మన ప్రాంత వాసి ముఖ్యమంత్రి అయినటువంటి ఎనుముల రేవంత్ రెడ్డి,నాగర్ కర్నూల్ ఎంపీమల్లు రవి,స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,వీరి సహకారంతో ఆమనగల్లు ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చైర్మన్ పత్యా నాయక్ అన్నారు. టియుఎఫ్ఐడిసి నిధులు 25 కోట్ల రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు,పార్కులు, ఓపెన్ జిమ్ లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్,మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, 10 వవార్డ్ కౌన్సిలర్ కోగూరి అనిత శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ జేఏసీ నాయకులు అవ్వారి శివలింగం, ఆదివాసి గిరిజన రాష్ట్ర నాయకులు కృష్ణా నాయక్, ఒగ్గు మహేష్ ,కుమార్ గౌడ్,గుద్దేటి శివ, మానయ్య,కాలే మల్లయ్య తెల్గామల్ల జగన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# రైతే బరువా?



'తాను సాయం చేయడు.. చేసేవాడిని కూడా చెడగొడతాడు' అన్నట్టుగా దేశ రైతాంగానికి నష్టం చేసే నిర్ణయాలు కేంద్రం నుంచి వరుసగా వెలువడుతున్నాయి. వరి, గోధుమలకు నిర్ణయించిన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) గాకుండా రాష్ట్రాలు అదనంగా అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్రాలను కోరడం అందులో భాగమే. నోటికాడి కూడును లాక్కోవడమనే అర్థం వచ్చేలా..రాష్ట్రాలు అందిస్తున్న కొద్దిపాటి ఆర్థిక భరోసాను కూడా అడ్డుకోవాలని ప్రయత్నించడం హేయమైన చర్య. వరి, గోధుమల వంటి పంటలకు అందిస్తున్న ఆర్థిక బోనస్‌లను నిలిపివేయాలని, అలాగే కేంద్ర విధానాలకు అనుగుణంగా తమ నిర్ణయాలను మార్చుకోవాలని కేంద్రం రాసిన లేఖలో రాష్ట్రాలను కోరింది. సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు సమాధానంగా, కేంద్ర ఆర్థికశాఖ ఈ ఏడాది జనవరి 9న రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు లేఖ పంపినట్టు వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ ధ్రువీకరించింది. వరి, గోధుమల వంటి పంటలకు బోనస్‌లను నిలిపి వేసినట్టు, వాటి స్థానంలో పప్పుధాన్యాలు, నూనె గింజలు, ఇతర పంటలను ప్రోత్సహిస్తున్నట్టు ఆ లేఖలో పేర్కొంది. దీనిద్వారా రైతుల పట్ల కేంద్రం వైఖరేంటో మరోసారి తెలియజేసినట్టు అయింది. ప్రస్తుతం వరికి కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) క్వింటాల్‌కు రూ.2,369గా ఉంది. కేరళం ప్రభుత్వం క్వింటాల్‌కు అదనంగా రూ.631 బోనస్ అందిస్తూ, మొత్తం రూ.3వేల చొప్పున చెల్లిస్తోంది. తెలంగాణ లోనూ రాష్ట్రప్రభుత్వం అదనంగా రూ.500 అందిస్తోంది. ఇలా మరికొన్ని రాష్ట్రాల్లో ఒక్కో పంటకు అదనపు ఆర్థిక సాయాన్ని అందిస్తున్నాయి. ఈ బోనస్‌లను తొలగించాలన్న కేంద్రం ప్రతిపాదన ఆమోదం పొందితే, కేరళ రైతులతో పాటు మిగతా రాష్ట్రాల అన్నదాతలకు నష్టదాయకమే. ఇప్పటికే రాష్ట్రాలకు ఉన్న హక్కులను కేంద్రం లాగేసుకుంది. సహాయకచర్యల విషయంలోనూ పెత్తనం చెలాయిస్తే రైతులను ఎవరు ఆదుకోవాలి? దేశవ్యాప్తంగా రైతులు ఇప్పటికే పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలు, ద్రవ్యోల్బణం, ఆదాయ అభద్రతతో సతమత మవుతున్నారు. ఈ సమయంలో ఇలాంటి నిర్ణయం వెనుక గత కొన్ని రోజులుగా అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలతో కుదుర్చు కున్న వాణిజ్య ఒప్పందాలే కారణం. ఈ ఒప్పందాల నేపథ్యంలో, రాష్ట్రాలు రైతులకు అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయాలను పరిమితం చేయాలన్న సూచనలు రావడం, అలాగే దిగుమతుల పెంపు దిశగా తీసుకుంటున్న చర్యలూ రైతు వర్గాల్లో ఆందోళనను పెంచుతోంది. అమెరికాలో భారీ సబ్సిడీలతో ఉత్పత్తి అయ్యే పంటలు తక్కువ ధరలకు అంతర్జాతీయ మార్కెట్లలోకి వస్తాయి. అలాంటి పంటలను భారతదేశంలోకి దిగుమతి చేసుకుంటే, స్థానిక రైతులు పోటీపడటం చాలా కష్టం. రైతు సంక్షేమంపై గతంలో అనేక కమిటీలు సూచనలు చేశాయి. ముఖ్యంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు రైతు ఆదాయాన్ని పెంచడానికి కీలకమైన మార్గదర్శకంగా నిలిచాయి. తాము అధికారంలోకి వస్తే రైతుకు రెట్టింపు ఆదాయం కల్పిస్తామని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తామని ఇచ్చిన హామీని ఈ పన్నెండేళ్లలో బీజేపీ ప్రభుత్వం అమలు చేయలేదు. పైగా మూడు నల్లచట్టాలను తెచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్‌కు అప్పగించాలని చూసింది. చివరికి రైతు సంఘాల ఉద్యమంతో వెనక్కుతీసుకుంది. ఎమ్మెస్పీకి చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీకి ఎసరుపెట్టింది. బీజేపీ వ్యతిరేక ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో రైతులకు అదనపు ఆర్థికసాయాన్ని అందిస్తున్నాయి. అదనపు బోనస్‌లు, ప్రోత్సాహ కాలు కొంతవరకు భరోసాను కల్పిస్తున్నాయి. కానీ, వాటినెత్తివేయాలని కేంద్రం సూచించ డం రైతులకందే కొద్దిపాటి సాయాన్ని కూడా దెబ్బతీయడమే. కేంద్రం చర్యలను అడ్డుకునే క్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎమ్) రాష్ట్రపతికి లేఖ రాసింది. వరి, గోధుమ రైతులకు ఇచ్చే బోనస్‌ను రద్దు చేస్తూ డెమి-అఫీషియల్ ఆర్డర్ (డీవో) లేఖను ఉపసంహరించుకునేలా ఆర్థికమంత్రిని ఆదేశిం చాలని కోరింది. అంతేగాకుండా రైతువ్యతిరేక చర్యలను కేంద్రం మానుకోవాలని, అమెరికా, ఇతర దేశాలతో చేసుకో బోయే వాణిజ్య ఒప్పందాల వల్ల మన రైతులు తీవ్రంగా నష్టపోతారని ప్రధానిమోడీకి చెప్పాలని కోరింది. వ్యవసాయం, చిన్న తరహా ఉత్పత్తిని నాశనం చేసే వాణిజ్య ఒప్పందంపై అమెరికాతో సంతకం చేయవద్దని ఆదేశించాలని పేర్కొంది. రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడంలో బీజేపీ ప్రభుత్వం ముందుంది. రైతు బతికితేనే దేశం బతుకుతుందన్న నిజాన్ని గుర్తించాలి. లేదంటే వ్యవసాయ రంగాన్ని కాపాడే నిర్ణయాల అమలునకు ప్రజలే ఉద్యమించాలి.

# కాశ్మీర్‌లో మంచు తుఫాన్..

### -స్తంభించిన జనజీవనం.. సహాయక చర్యలకు ఆటంకం



**న్యూఢిల్లీ మార్చి 17 (నేటి దర్శిని):** కాశ్మీర్‌ను మంచు తుఫాన్ అతలాకుతలం చేస్తోంది. రెండు రోజులుగా మంచు తుఫానుతోపాటు వర్షం కూడా జమ్ము కాశ్మీర్ ప్రజల్ని ఇబ్బంది పెట్టింది. మంగళవారం ఉదయం కాస్త తెరిపినిచ్చినా తర్వాత మంచు కురుస్తూనే ఉంది. దీంతో లోయలో జనజీవనం స్తంభించింది. మార్చి 20 వరకు వాతావరణం ఇలాగే ఉంటుందని ఐఎండీ ప్రకటించింది. మంచు తుఫాన్ కారణంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. అనేక చోట్ల మైనస్ డిగ్రీలకు టెంపరేచర్ పడిపోయింది.చాలా చోట్ల 12 అంగుళాల మేర మంచు కురుస్తోంది. జోజిలా పాస్ ప్రాంతంలో 5 అంగుళాలు, సోనామార్గ్ ప్రాంతంలో 3-4 అంగుళాల మంచు కురుస్తోంది. ముఖ్యంగా ఎత్తైన ప్రాంతాలు చాలా ప్రభావితమవుతున్నాయి. రోడ్లపై మంచు పేరుకుపోయింది. దీంతో అధికారులు రోడ్లు మూసివేశారు. అలాగే పొగ మంచు కారణంగా చాలా దూరం వరకు వాహనాలు కనిపించడం లేదు. దీంతో అనంతనాగ్ జిల్లాలోని సింతన్ పాస్ నుంచి కిష్త్వార్ వెళ్లే నేషనల్ హైవే 244పై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రాత్రంతా వాహనాలు రోడ్లపైనే ఉండిపోయాయి. ఇదే సమయంలో ఇక్కడ సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. అయినప్పటికీ ఈ ప్రాంతం నుంచి దాదాపు 400 మంది టూరిస్టులు, సాధారణ ప్రజల్ని అధికారులు రక్షించారు. ఇండియన్ ఆర్మీకి చెందిన 19 రాష్ట్రీయ రైఫిల్స్ దళాలు సహాయక చర్యలు నిర్వహిస్తున్నాయి. వాతావరణం అనుకూలించకపోయినా ప్రత్యేక సామగ్రి, తాళ్లు, చైన్లతో సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డుపై చిక్కుకుపోయిన వాహనాల్నలి, ప్రయాణికుల్ని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఇది మంచు కురిసే సమయం అవ్వడంతోపాటు టులిప్ పూలు పూసే సమయం కావడంతో పర్యాటకులు భారీగా తరలి వస్తున్నారు.

# ఇంధనం ఆదా కోసం..
# శ్రీలంకలో ప్రతి బుధవారం పబ్లిక్ హాలీడే



**న్యూఢిల్లీ మార్చి 17 (నేటి దర్శిని):** ఇరాన్ యుద్ధం వల్ల ప్రపంచ దేశాల్లో ఇందన కొరత ఏర్పడుతోంది. హోర్ముజ్ జలసంధి వద్ద పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో.. దాదాపు అన్ని దేశాలకు ఇంధన సెగ తగిలింది. దీంతో కొన్ని దేశాలు తమ ఇంధన పాలసీలో మార్పులు తెస్తున్నాయి. ఆసియా దేశాలు ఇంధనాన్ని ఆదా చేసే ప్రణాళికలను అమలు చేస్తున్నాయి. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల వల్ల ఇరాన్ తన ఇంధనాన్ని సరఫరా చేయలేకపోతున్నది. ఈ నేపథ్యంలో ఏర్పడిన కొరతను తీర్చడం అసాధ్యంగా మారింది. ఆసియా దేశాలకు దాదాపు 90 శాతం ఇంధనం హోర్ముజ్ జలసంధి నుంచే అందుతుంది. ఆసియాకు ఇంధన ఎగుమతి చేస్తున్న దేశాల్లో ఇరాన్ నెంబర్ వన్ స్థానంలో ఉన్నది. కానీ ప్రస్తుత దశలో పరిస్థితులు కఠినంగా మారడంతో.. శ్రీలంక ఇంధన వినియోగంపై కొత్త ఆదేశాలు జారీ చేసింది.ఇంధనాన్ని ఆదా చేయాలన్న ఉద్దేశంతో బుధవారం రోజున పబ్లిక్ హాలిడే ప్రకటించింది శ్రీలంక. దీనితో పాటు నేషనల్ ఫ్యూయల్ పాలసీని ఆ దేశం రూపొందించింది. ఇంధనం ఖరీదుకు చెందిన ఆ పాస్ ఓ రేషన్ కార్డు తరహాలో పనిచేస్తుంది. ప్రతి ఒక్క వాహనదారుడు నేషనల్ ఫ్యూయల్ పాస్ కోసం రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. మయన్మార్‌లో కూడా ప్రభుత్వం వాహనదారులపై ఆంక్షలు విధించింది. ప్రత్యామ్నాయ దినాల్లో వాహనాలను నడిపాలని సూచించింది. లైసెన్సు ప్లేట్ నెంబర్ల ప్రకారం ప్రత్యామ్నాయ రోజుల్లో వాహనాలకు అనుమతి ఇవ్వనున్నారు.పిలిప్పీన్స్‌లో కూడా కొత్త ఆంక్షలు పెట్టారు. ప్రభుత్వ ఉద్యోగులు వారంలో ఒక రోజు ఇంటి దగ్గర నుంచి విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. హెల్త్, పోర్ట్స్, వాటర్ సర్వీసెస్, శ్రీలంక కస్టమ్స్‌కు హాలీడే వర్తించదు. కేవలం స్కూళ్లు, యూనివర్సిటీలు, జుడిషియల్ సంస్థలకు సెలవు వర్తిస్తుంది.

# లోక్‌సభలో 8 మంది విపక్ష ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేత



**న్యూఢిల్లీ మార్చి 17 (నేటి దర్శిని):** లోక్‌సభ 8 మంది విపక్ష ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేశారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సభలో ఆర్టికల్ 370 కింద తీర్మానం పాస్ చేశారు. మూజువాణి ఓటు ద్వారా ఎంపీలపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తేశారు. తొలుత ఇవాళ కాంగ్రెస్ చీఫ్ విప్ కే సురేశ్.. ఎంపీలపై నిషేధాన్ని ఎత్తివేయాలని స్పీకర్‌ను కోరారు. ఎంపీ సురేశ్‌కు సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర ప్రధాన్ మద్దతు ఇచ్చారు. అనుచిత ప్రవర్తన పట్ల క్షమాపణలు చెబుతున్నట్లు సురేశ్ పేర్కొన్నారు. ట్రెజరీ బెంచ్‌లు కూడా హుందాగా వ్యవహరించాలని ధర్మేంద్ర యాదవ్ అన్నారు. సభా వ్యవహారాలను స్మూత్‌గా నడిపేందుకు లక్ష్మణ రేఖ గీయాల్సి వస్తుందని మంత్రి రిజిజు అన్నారు.సభా వ్యవహారాలు సజావుగా సాగేందుకు సహకరిస్తామని, విపక్షాలకు కూడా సమాన అవకాశం ఇవ్వాలన్ని సురేశ్ కోరారు. అయితే ఆ సమయంలో స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ ప్లకార్డులను ప్రదర్శించరాదు అని, ఏఐ జనరేటెడ్ పిక్‌లను వాడవద్దు అని సభ్యులను బిర్లా కోరారు. ఆ తర్వాత రద్దు తీర్మానాన్ని పాస్ చేశారు. సస్పెన్షన్ రద్దు అయిన ఎంపీల్లో గుర్జీత సింగ్ ఔజ్లా, హిబ్బి ఈడెన్, సి కిరణ్ కుమార్ రెడ్డి, అమరిందర్ సింగ్ రాజా వారింగ్, మానికం ఠాగూర్, ప్రశాంత్ పడోల్, డీన్ కురియకోస్, ఎస్ వెంకటేశన్ ఉన్నారు.సస్పెన్షన్ ఎత్తివేసిన తర్వాత ఆ 8 మంది ఎంపీల పార్లమెంట్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం వద్దకు వెళ్లి నివాళి అర్పించారు.

# బిడ్డను దత్తత తీసుకున్న మహిళకూ ప్రసూతి సెలవు'



**న్యూఢిల్లీ మార్చి 17 (నేటి దర్శిని):** దత్తత బిడ్డ కన్నబిడ్డకు ఏమాత్రం భిన్నం కాదని సుప్రీంకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. మూడు నెలల కంటే పెద్ద వయసున్న బిడ్డను దత్తత తీసుకున్న మహిళకు ప్రసూతి సెలవును నిరాకరించరాదని తీర్పు చెప్పింది. ప్రసూతి రక్షణ ప్రాథమిక మానవ హక్కని, కుటుంబాన్ని ఏర్పరుచుకోవడానికి జీవ సంబంధం లేని మార్గాలు కూడా అంతే చట్టబద్ధమైనవని కోర్టు స్పష్టం చేసింది. మూడు నెలల కంటే తక్కువ వయసున్న బిడ్డను చట్టబద్ధంగా దత్తత తీసుకున్న మహిళ లేదా తాను కన్న బిడ్డను దత్తత ఇచ్చిన తల్లి బిడ్డను దత్తత ఇచ్చిన రోజు నుంచి 12 వారాల పాటు ప్రసూతి సెలవులకు అర్హులన్న సామాజిక భద్రతా కోడ్‌కు చెందిన సెక్షన్ 60(4) రాజ్యాంగ విరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది



## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన 12వ వార్డు కౌన్సిలర్ నాగిళ్ల జగన్....



**ఆమనగల్, మార్చి17(నేటి దర్శిని ప్రతినిధి);**
ఆమనగల్ మునిసిపాలిటీ పరిధిలోని 12 వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ నాగిళ్ల జగన్ కాలనీవాసులతో కలిసి మంగళవారం పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అవార్డు కౌన్సిలర్ అక్కడ ఉన్న సమస్యలను పరిశీలిస్తూ వాటిని వెంటనే పరిష్కరిస్తూ,ఆ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల జగన్,పల్లె కిషోర్,పల్లె యాదగిరి,నాగిళ్ల శేఖర్, గంగిశెట్టి రమేష్,ఎండి ముజాహిద్,పల్లె బన్నీ ,ఎండి సత్తార్ మరియు కాలనీవాసులు,ఆ వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ కాలనిలో అభివృద్ధి పనులు పరిశీలించిన కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, మార్చి17 (నేటి దర్శిని):**
హయత్ నగర్ డివిజన్‌లోని దత్తాత్రేయ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తన హయంలో మంజూరైన నిధులతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులు కాలనీవాసులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, వర్షాకాలానికి ముందుగానే రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు యాదగిరి యాదవ్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్కొండలో క్రీడా జోష్... సంసద్ ఖేల్ మహోత్సవంతో యువతకు కొత్త దిశ..!

- బిజెపి రాష్ట్ర నాయకులు పార్లమెంట్ కోఆర్డినేటర్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి





**మిడ్జిల్, మార్చి 17 (నేటి దర్శిని - మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):**
ఉర్కొండ మండల కేంద్రంలో భారతదేశపు అతిపెద్ద క్రీడా వేడుకగా గుర్తింపు పొందిన ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. పాలమూరు పార్లమెంటు పరిధిలోని అన్ని మండలాలు, నియోజకవర్గ కేంద్రాలలో పార్లమెంటు స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్న సందర్భంలో ఉర్కొండలో జరిగిన ఈ వేడుక విశేషంగా నిలిచింది. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించగా, క్రీడా స్ఫూర్తిని చాటాలని నాయకులు పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల పెంచుతాయని, గ్రామీణ స్థాయిలో ప్రతిభను వెలికి తీయడానికి ఈ మహోత్సవం దోహదపడుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కే రాజేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు శివ ప్రవీణ్ రెడ్డి, రవీందర్, సందీప్, మల్లేష్, అఖిల్, లక్ష్మణ్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు పూర్ణచందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, గిరిజన మోర్చా అధ్యక్షులు కిరణ్ నాయక్, రామాంజనేయులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## వైన్ షాప్ ముందు రోడ్డుకు అడ్డంగా వాహనాల పార్కింగ్ పట్టించుకోని అధికారులు

**ఆమనగల్,మార్చి17(నేటి దర్శిని ప్రతినిధి);**
ఆమనగల్లు పట్టణంలో వైన్ షాప్ కు వచ్చే ద్విచక్ర వాహనాల యజమానులు రోడ్డుకు అడ్డంగా ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేసి వచ్చి పోయే వాహనదారులకు, బస్సులకు,భారీ వాహనాలకు, చాలా ఇబ్బందిని కలగ చేస్తున్నారని, ప్రతిరోజు సాయంత్రం వేళలో ఇదే సమస్య అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. షాద్నగర్ వెళ్లే దారిలో వైన్ షాప్ ముందు మందుబాబులు వాహనాలను పార్కింగ్ ఇష్టాతిరీతిన పార్కింగ్ చేస్తున్నారని చుట్టూ ఉన్న కాలనీలకు వెళ్లే వారికి ఇబ్బంది కలగ చేస్తున్నారని కాలనీవాసులు మండిపడుతున్నారు. కాలనీవాసులు మందుబాబుల వాహనాలను ఇక్కడ పెట్టకుండా వేరే దగ్గర పెట్టండి అంటే మందేసిన ఆ వాహనదారులు వీరిపై చిందులేస్తున్నారని కాలనీవాసులు, 7వ వార్డు ప్రజలు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది హైదరాబాద్ శ్రీశైలం హైవే పై వాహనాలను పార్కింగ్ చేస్తే చలాన్లు వేస్తారని వాహనదారులకు భయం ఉంటుందని మరి షాద్నగర్ వైపు వెళ్లే రోడ్డుపై ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది చలాన్లు వెయ్యరనే ధీమానా.. అని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు. కాబట్టి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఈ సమస్యలను పరిష్కరించాలని,పోలీసు శాఖ వారిని,మునిసిపల్ కమిషనర్ ను ,ప్రజలు వేడుకుంటున్నారు.

## చండూరులో బీజేపీ బంద్ విజయవంతం

- పథకం ప్రకారం బీజేపీ కార్యకర్తలను హత్య : మనోహర్ రెడ్డి




**చండూరు, మార్చి17 (నేటి దర్శిని):**
చండూరు మున్సిపాలిటీలో ఆదివారం బీజేపీ కార్యకర్తలపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం చండూరు పట్టణంలో బీజేపీ నాయకులు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేయడంతో పట్టణంలో బంద్ ప్రభావం స్పష్టంగా కనిపించింది. ఈ బంద్‌లో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, జిల్లా నాయకుడు పిల్లి రామరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఘటన కాంగ్రెస్ గుండాలు పథకం ప్రకారం బీజేపీ కార్యకర్తలను హత్య చేయడానికి చేసిన ప్రయత్నమని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నారని తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పోలీసులు తమ స్వప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని వాపోయారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవిపై ఉన్న ధ్యాస మాత్రమే ఉందని, నియోజకవర్గంలో జరుగుతున్న సంఘటనలపై పట్టింపు లేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు జరిగి నెల రోజులు కూడా కాకముందే చండూరులో గుండా రాజకీయాలు ప్రారంభమయ్యాయని బీజేపీ నాయకులు ఆరోపించారు. బీజేపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు బుద్ధి రావాలని బీజేపీ బంద్‌కు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. బంద్‌కు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించినందుకు చండూరు మున్సిపాలిటీ ప్రజలకు బీజేపీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అన్నెపర్తి యాదగిరి, బొడ ఆంజనేయులు, దోటి అశోక్ , కోమటి వీరేశం, చామలపల్లి సర్పంచ్ ముదిగొండ ఆంజనేయులు, జోగుడెం ఉపసర్పంచ్ పెండెం ఉపేందర్, భూతరాజు శ్రీహరి, పేర్ల గణేష్, భూతరాజు వేణు తదితరులు, పట్టణ మరియు మండల స్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ సర్కిల్లో అక్రమ నిర్మాణాల జోరు..!

- అక్రమ నిర్మాణాలపై ఎసిపి సంగీత మౌనం...!
- చైన్ మెన్ రాజు నిర్లక్ష్యం...!
- సీజ్ చేసినా కూల్చివేతలు లేవు
- నోటీసులు మాత్రమే.. చర్యలు ఎక్కడ?
- అధికారులపై అవినీతి ఆరోపణలు..!



**సికింద్రాబాద్, మార్చి 17(నేటి దర్శిని):**
సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారుల నిర్లక్ష్యం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. తార్నాక సర్కిల్ పరిధిలోని సీతాఫల్మండి ఫ్లైఓవర్ సమీపంలో భారీగా అక్రమ నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం నోటీసులకే పరిమితమైపోయారని స్థానికులు ఆరోపిస్తున్నారు.
ప్రధాన రహదారి పక్కనే, పిసలోకర్ కాలనీలో అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నప్పటికీ, ఎటువంటి కూల్చివేత చర్యలు చేపట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతుందని తెలిసినా అధికారులు మౌనంగా ఉండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి పెరిగిందని, నోటీసులు ఇచ్చి తర్వాత లంచాలు తీసుకొని చర్యలు తీసుకోకుండా వదిలేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా చైన్ మెన్ రాజు, ఏసీపీ పావని బాధ్యతారాహిత్యంతోనే ఈ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. ప్రాథమికంగా అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన చైన్ మెన్ ఇంత పెద్ద స్థాయిలో జరుగుతున్న నిర్మాణాన్ని ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నిస్తున్నారు. అధికారుల మౌన మద్దతు లేకుండా ఇలాంటి నిర్మాణాలు సాధ్యం కాదని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణంపై తక్షణ చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే తార్నాక సర్కిల్ అక్రమ నిర్మాణాలకు కేంద్రంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# "మా భూములు మాకు ఇవ్వాలి"





- లంబాడీ హక్కుల పోరాట సమితి ఆగ్రహం
- 18 తండాల గిరిజనుల భారీ నిరసన
- నిరాహార దీక్షలతో ఆందోళనకు ఊపు
- ఫోర్త్ సిటీ పేరుతో భూముల స్వాధీనం ఆరోపణలు
- 350 ఎకరాల భూములపై వివాదం
- సమస్య పరిష్కారం వరకు పోరాటం కొనసాగింపు

**రంగారెడ్డి, మార్చి17 (నేటి దర్శిని):** ఫార్మాసిటీ భూపాధితులకు న్యాయం చేయాలని, లంబాడీ గిరిజనుల పట్టా భూములను ప్రొహిబిటెడ్ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ గిరిజన రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. 330 ఫీట్ల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డును తక్షణమే రద్దు చేయాలని కోరుతూ నిరాహార దీక్షలు చేపట్టారు. మంగళిగడ్డ తండా, మరలకుంట, వాయలికుంట, కుర్మిది, పోతుబండ తదితర దాదాపు 18 తండాలకు చెందిన గిరిజన రైతులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవాత్ రాంబల్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఈ ఆందోళన కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గతంలో ఫార్మాసిటీ పేరుతో వేల ఎకరాల భూములను సేకరించారని, ఇప్పుడు ఫోర్త్ సిటీ అభివృద్ధి పేరుతో మళ్లీ లంబాడీల భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. లంబాడీ గిరిజనుల చిన్నచిన్న పట్టా భూములను ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చి, ఇతర వర్గాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అలాగే, గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుతో ప్రభావితమవుతున్న సుమారు 350 ఎకరాల లంబాడీ భూములను వెంటనే ప్రొహిబిటెడ్ జాబితా నుంచి తొలగించి, అసలు యజమానుల పేర్లను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజనుల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం వినియోగిస్తున్నారని కూడా ఆరోపించారు. నిరసనలో గిరిజన మహిళలు, రైతులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రీన్‌ఫీల్డ్ రోడ్ రద్దు చేసి, భూముల సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు హెచ్చరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు లబ్ది

- రూ.2 లక్షల ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి



**నాగోల్, మార్చి17 (నేటి దర్శిని):** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు అండగా నిలుస్తోందని ఎల్‌బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూరి కాలనీలో నివసించే విజయకుమారి గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి, అవసరమైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించగా, రూ.2 లక్షల ఎల్‌ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరైంది. ఈ చెక్కును బాధితురాలి భర్త విశ్వనాధ్‌కు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం సహాయనిధి పేదల ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అధునాతన వైద్య సేవలను పొందేందుకు ఆర్థికంగా బలహీన వర్గాలకు ఇది గొప్ప తోడ్పాటు అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, ఆందోజు సత్యంచారి, పగిడిమర్రి శంకర్, నారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ యుగంలో నిజ నిర్ధారణకు దిక్సూచిగా ఏఐ

- ఫ్యాక్ట్ చెకింగ్ ప్రాధాన్యంపై పీఐబీ వర్క్‌షాప్

**సంగారెడ్డి, మార్చి 17 (నేటి దర్శిని):** డిజిటల్ యుగంలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, వార్తల నిజానిజాల నిర్ధారణ (ఫ్యాక్ట్ చెకింగ్)కు మరింత ప్రాధాన్యం పెరుగుతోందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య తెలిపారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) హైదరాబాద్ విభాగం ఆధ్వర్యంలో సంగారెడ్డిలో మంగళవారం నిర్వహించిన "వార్తాలాప్" వర్క్‌షాప్‌లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమై, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సుమారు 130 మంది పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ మాట్లాడుతూ, వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన ఖచ్చితమైన, అధికారిక సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో పీఐబీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. కృత్రిమ మేధ ఆధారిత కంటెంట్ పెరుగుతున్న ఈ రోజుల్లో, తప్పుడు వార్తలను గుర్తించి సరైన సమాచారాన్ని నిష్పక్షపాతంగా అందించడంలో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం ముఖ్య పాత్ర పోషిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఆధునిక సాధనాలు, ఏఐ వినియోగంపై వార్తాలాప్ శిక్షణ జర్నలిస్టుల రిపోర్టింగ్ ప్రమాణాలను మెరుగుపరుస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ పీ ప్రావీణ్య మాట్లాడుతూ, ఏఐ ద్వారా సృష్టించిన తప్పుడు కంటెంట్, తప్పుదారి పట్టించే విజువల్స్ సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని హెచ్చరించారు. చిన్న తప్పుడు సమాచారం కూడా ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆమె అన్నారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు జర్నలిస్టుల నైపుణ్యాలను పెంపొందించడంలో కీలకమని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో భాగంగా లింగ సమానత్వం, మహిళల సంక్షేమ పథకాలపై సీనియర్ జర్నలిస్టు సజయ కాకర్ల అవగాహన కల్పించారు. లింగ సమానత్వం ఇంటి నుంచే ప్రారంభమవుతుందని, సమాజంలో అవగాహన పెంపొందించడంలో మీడియా పాత్ర ముఖ్యమని వివరించారు. జర్నలిజంలో ఏఐ సాధనాల వినియోగంపై శ్రీమతి సత్య ప్రియ మాట్లాడుతూ, నోట్‌బుక్ ఎల్‌ఎల్‌ఎం, చాట్‌జీపీటీ, గూగుల్ పిన్‌పాయింట్, ఎలెవన్ ల్యాబ్స్, జెమినీ వంటి వేదికల ద్వారా సమాచారాన్ని సరిచూసుకోవచ్చని తెలిపారు. అయితే, వ్యక్తిగత లేదా సున్నితమైన సమాచారాన్ని ఏఐ వేదికలతో పంచుకోవద్దని సూచించారు. ప్రశ్నోత్తరాలతో వర్క్‌షాప్ ముగిసింది. పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, వారి సూచనలను మంత్రిత్వ శాఖకు తెలియజేస్తామని పీఐబీ అధికారులు హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కూడా వివరాలు అందించారు.





# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తి కి జైలుశిక్ష



**గోదావరిఖని: మార్చి17 (నేటి దర్శిని):** రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్‌డ్రైవ్ లో పట్టుబడిన నలుగురిని ఇన్స్పెక్టర్ బి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరిచారు. ఇందులో ముగ్గురికి 6వేల రూపాయల జరిమానా విధించారు. ఒక వ్యక్తి రెండవసారి పట్టుబడగా అతనికి మూడురోజుల జైలుశిక్ష విధించారు. అతనిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. సీఐ మాట్లాడుతూ.. రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని మీపై ఆధారపడిన కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని పోలీసువారి సూచనలు పాటించాలని కోరారు. మద్యం తాగి వాహనం నడప రాదని నడిపినచో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలు, టూవీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సిఐ సూచించారు.

# తపాలా శాఖ సరికొత్త సేవలు ప్రారంభం

- 24-48 గంటల్లో డెలివరీ హామీ
- హైదరాబాద్ సహా 6 మెట్రో నగరాల్లో స్పీడ్ పోస్ట్‌కు కొత్త దశ
- వేగవంతమైన డెలివరీకి ఇండియా పోస్ట్ నూతన సేవలు ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 17 (నేటి దర్శిని):** దేశవ్యాప్తంగా పోస్టల్ సేవలను మరింత వేగవంతం చేసే దిశగా తపాలా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ సహా ఆరు మెట్రో నగరాల్లో 24 గంటలు, 48 గంటల్లో డెలివరీ పూర్తి చేసేలా మూడు కొత్త పోస్టల్ సేవలను మంగళవారం ప్రారంభించింది. ఢిల్లీలో కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సంయుక్తంగా '24 స్పీడ్ పోస్ట్', '24 స్పీడ్ పోస్ట్ పార్సిల్', '48 స్పీడ్ పోస్ట్' సేవలను ప్రారంభించారు. ఇదే కార్యక్రమం హైదరాబాద్‌లోని కింగ్ కోఠిలో ఉన్న భారతీయ విద్యాభవన్స్ కళాశాల ఆడిటోరియంలో కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ డాక్టర్ వీణా కుమారి డెర్మల్ మాట్లాడుతూ, కొత్త సేవలు పోస్టల్ రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తాయని తెలిపారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఇండియా పోస్ట్ ఈ సేవలను తీసుకువచ్చిందని పేర్కొన్నారు. హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో ఈ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో 38 బుకింగ్ కార్యాలయాలు, 94 డెలివరీ కార్యాలయాలు '24 స్పీడ్ పోస్ట్' మరియు '24 స్పీడ్ పోస్ట్ పార్సిల్' సేవలను నిర్వహించనున్నాయని తెలిపారు. '48 స్పీడ్ పోస్ట్' సేవలు 176 బుకింగ్ కార్యాలయాలు, 94 డెలివరీ కార్యాలయాల ద్వారా అందించబడతాయని చెప్పారు. '24 స్పీడ్ పోస్ట్' సేవ ప్రత్యేకంగా డాక్యుమెంట్ల కోసం రూపొందించబడింది. బుక్ చేసిన మరుసటి రోజే డెలివరీ పూర్తవుతుంది. '24 స్పీడ్ పోస్ట్ పార్సిల్' సేవ ద్వారా 5 కిలోల వరకు ఉన్న పార్సిళ్లు కూడా అదే గడువులో చేరుతాయి. '48 స్పీడ్ పోస్ట్' ద్వారా 48 గంటల్లో డాక్యుమెంట్ల డెలివరీ జరుగుతుంది. ఆలస్యం జరిగిన పక్షంలో కొన్ని నిబంధనలకు లోబడి నగదు వాపసు సదుపాయం కూడా కల్పించారు. ఇక ప్రత్యేక ప్యాకేజింగ్, ఎస్ఎంఎస్ అలర్ట్స్‌తో ఎండ్-టు-ఎండ్ ట్రాకింగ్, వ్యాపార వినియోగదారుల కోసం 'బుక్ నౌ--పే లేటర్' సౌకర్యం, ఉచిత పికప్ సేవలు, ఓటీపీ ఆధారిత సురక్షిత డెలివరీ, ఏపీఐ ఇంటిగ్రేషన్ వంటి ఆధునిక సదుపాయాలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఎం.ఎస్. సుమితా అయోధ్య, హెడ్‌క్వార్టర్స్ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఎన్.ఆర్. విశాలాక్షి, పోస్టల్ అకౌంట్స్ డైరెక్టర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.





# వేంకటేశ్వర ఆలయంలో చోరీ



**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్/మార్చి17 (నేటి దర్శిని):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ ఎండి కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. సోమవారం సాయంత్రం ఆలయ అర్చకులు పూజలు చేసి తాళాలు వేసిన తర్వాత,గుర్తు తెలియని దుండగులు ఆలయంలోకి చొరబడి ప్రధాన ద్వారాలను పగలగొట్టి వేంకటేశ్వర స్వామి అమ్మవార్లకు ఉన్న ఆభరణాలను దొంగిలించారు.మంగళవారం ఉదయం వచ్చిన అర్చకులు తాళాలు పగలగొట్టి ఉండటం గమనించారు.వెంటనే అర్చకులు ఆలయ కమిటీ వారికి సమాచారం అందించారు.పోలీసులు,క్లూస్ టీం సంఘటనవస్థలికి చేరుకొని విచారణ చేపట్టారు. దేవతామూర్తుల విగ్రహాలపై ఉన్న ఆభరణాలలో కొన్నింటిని దుండగులు వదిలి వెళ్లినట్లు గుర్తించారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం చోరీకి గురైన బంగారం విలువ సుమారు 10లక్షల వరకు ఉంటుందని తెలిపారు.ఈ సంఘటనపై ఎల్ ఎండి కాలనీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెగుడపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**మంచిర్యాల జిల్లా ,మార్చి17 (నేటి దర్శిని):** జైపూర్ మండలంలోని పెగుడపల్లి గ్రామంలో సర్పంచి రామగిరి రాము ఆధ్వర్యంలో గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పశువులకు ఇటీవల గాలికుంటు వ్యాధి ఉధృతంగా సోకడంతో సుమారు 250 గేదెలకు వ్యాధి నివారణ టీకాలు వేయించామని తెలియజేశారు. మూగజీవాల పరిరక్షణ రైతులకు ఎంతో ప్రాముఖ్యతగా భావించి ఇంకా వ్యాధి సోకిన పాడి పశువులు ఉంటే త్వరగా నిర్ధారణ చేసి టీకాలు వేయించాలని స్థానిక గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయమ్మ , డాక్టర్ వెంకటేష్, సిబ్బంది శృతి, మహబూబ్ అలీ, ప్రభాకర్, మహేందర్, గ్రామ ప్రజలు రైతులు రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# జనగణనపై పూర్తి అవగాహనతో ముందుకెళ్లాలి

- శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా





**కరీంనగర్ జిల్లా మార్చి17 (నేటి దర్శిని):** ఓజనగణన-2027 కోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని స్పష్టమైన అవగాహనతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు సూచించారు. 2027 జనగణన పై అధికారులకు కలెక్టరేట్ లోని మర్రి చిన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఈనెల 15 నుండి చార్జ్ ఆఫీసర్లు,అదనపు ఛార్జ్ అధికారులు,జిల్లా అదనపు సెన్సెస్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జన గణన కోసం సూచించిన ఆప్ రిజిస్ట్రేషన్,పనితీరు తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు.క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు వస్తుంటాయని,ఉన్నతాధికారులను సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకొని పకడ్బందీగా సర్వే నిర్వహించాలని అన్నారు.టెక్నికల్ అంశాలు, నియమ నిబంధనలు స్పష్టంగా తెలుసుకోవాలని, నవీకరించిన మార్గదర్శకాలను పాటించాలని అధికారులకు సూచించారు.శిక్షణ ఇచ్చేవారు అధికారుల సందేహాలు నివృత్తి చేయాలని,ప్రతి అంశంపై క్షుణ్ణంగా వివరించాలని తెలిపారు.మండల చార్జ్ అధికారులుగా తహసిల్దార్లు,అదనకు చార్జ్ అధికారులుగా నాయబ్ తహసిల్దార్లు,పట్టణ చార్జ్ అధికారులుగా మున్సిపల్ కమిషనర్లు,అదనపు ఛార్జ్ అధికారులుగా టౌన్ ప్లానింగ్ అధికారులు,జిల్లా అదనపు సెన్సెస్ అధికారులుగా పలువురు జిల్లా స్థాయి అధికారులు శిక్షణ పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్,జడ్పీ సీఈవో శ్రీనివాస్,జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్,సిపిఓ రామ్ దత్తారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్‌లో అవినీతి రచ్చ

- సీజ్ చేసినా ఆగని అక్రమ నిర్మాణాలు, అధికారులపై తీవ్ర ఆరోపణలు
- మున్సిపల్ ఆదాయానికి గండికొడుతున్న అక్రమ నిర్మాణాలు
- రెండుసార్లు సీజ్ చేసినా యథేచ్ఛగా కొనసాగుతున్న పనులు
- లక్షల్లో సెటిల్మెంట్లు జరిగాయన్న గుసగుసలు
- ఎమ్మెల్యే పేరుతో బెదిరింపులు -- అధికారుల మౌనం
- జోనల్ కమిషనర్ స్పందనపై ప్రజల్లో అసంతృప్తి





**కాప్రా, మార్చి17 (నేటి దర్శిని):** మున్సిపల్ శాఖలో అవినీతి మరింత బహిరంగంగా బయటపడుతున్నదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉప్పల్ జోన్ పరిధిలోని కాప్రా సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చట్టాలను అమలు చేయాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు స్వయంగా అక్రమాలకు అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సీజ్ చేసినా ఆగని నిర్మాణం చర్లపల్లి డివిజన్ పరిధిలో రైల్వే స్టేషన్ ఎదుట నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తు భవనాన్ని అధికారులు ఇప్పటికే రెండుసార్లు సీజ్ చేశారు. షటర్లకు తాళాలు వేసి మరీ సీజ్ చేసినప్పటికీ, నిర్మాణదారుడు ఎలాంటి భయం లేకుండా పనులను కొనసాగించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ప్రస్తుతం భవనం పూర్తికి చేరుకొని గృహప్రవేశానికి సిద్ధమవుతుండటంపై ప్రజలు మండిపడుతున్నారు.

**లక్షల్లో సెటిల్మెంట్ ఆరోపణలు...!**

ఈ అక్రమ నిర్మాణం వెనుక భారీ స్థాయిలో అవినీతి జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులకు దాదాపు రూ.10 లక్షల వరకు ముట్టజెప్పిన తర్వాతే నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్న గుసగుసలు స్థానికంగా చక్కర్లు కొడుతున్నాయి. ఇది మున్సిపల్ వ్యవస్థపై మరింత అనుమానాలు పెంచుతోంది.

**ఎమ్మెల్యే పేరుతో దౌర్జన్యం**

నిర్మాణదారుడు స్థానిక ఎమ్మెల్యే పేరును ఉపయోగిస్తూ ప్రజలను బెదిరిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. అయితే, సంబంధిత ఎమ్మెల్యే అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించరని తెలిసినా, ఆయన పేరును దుర్వినియోగం చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కూడా ఇదే కారణంగా మౌనం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**అధికారుల మౌనం -- ప్రజల్లో ఆగ్రహం**

టౌన్ ప్లానింగ్ సిబ్బంది తూతూ మంత్రంగా సీజ్ చర్యలు చేపట్టి తమ బాధ్యత నుంచి తప్పించుకుంటున్నారని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. "మేనేజ్ చేశాం... ఏం చేస్తారో చేసుకోండి" అంటూ నిర్మాణదారుడు బహిరంగ సవాళ్లు విసురుతున్నాడని స్థానికులు చెబుతున్నారు. ఈ పరిణామాలు మున్సిపల్ శాఖపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి.

**జోనల్ కమిషనర్ స్పందనపై ప్రశ్నలు**

కాప్రా సర్కిల్‌లో జరుగుతున్న అక్రమాలపై ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా స్పందించకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే లిఖితపూర్వక ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ అయినా స్పందిస్తారా లేక అవినీతిని ప్రోత్సహిస్తారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**కఠిన చర్యలకే ప్రజల డిమాండ్**

అక్రమ నిర్మాణాలకు సహకరించిన అధికారులపై వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే అడిషనల్ కలెక్టర్ స్థాయిలో విచారణ జరపాలని కోరుతున్నారు. మున్సిపల్ చట్టాలను బహిరంగంగా ధిక్కరిస్తూ సాగుతున్న ఈ నిర్మాణాలు ప్రభుత్వ వ్యవస్థకు మచ్చతెస్తున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రామలింగేశ్వర ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం

- దాతల సహకారంతో అభివృద్ధి పనులు ముమ్మరం







**టేక్మాల్,మార్చి17 (నేటి దర్శిని):** శ్రీ రామలింగేశ్వర స్వామి చరిత్ర రామాయణ కాలంతో ముడిపడి ఉంది, రావణ వధ తర్వాత రాముడు బ్రహ్మహత్యా పాతకం నుండి విముక్తి పొందడానికి శివుడిని పూజించిన క్షేత్రాలుగా ప్రసిద్ధి పొందాయి. అ నేపథ్యంలోనే మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో రామలింగేశ్వర ఆలయం వెలిసిందని పురాణాలు చెబుతున్నాయి. అందులో ప్రతిష్టించిన విగ్రహాలను కొందరు దుండగులు భిన్నం చేయగా తిరిగి శ్రీ మదానంద స్వామి కాశి పుణ్యక్షేత్రం నుండి శివ లింగం విగ్రహాన్ని తెప్పించి ప్రతిష్ఠించారు. ఆలయాన్ని ఎవరు పట్టించుకోక పోవడంతో ఆదరణకు నోచుకోలేదు. టేక్మాల్ గ్రామ శివారులో ఉన్న గుట్టపై ఆహ్లాద వాతావరణం పక్షుల కిలకిల రావాల మధ్య ఉండే ప్రశాంతత వాతావరణంలో రామలింగేశ్వర స్వామి ఆలయం నెలకొంది. ఆలయాన్ని అభివృద్ధి పరచాలన్న సంకల్పంతో దాతలు ముందుకొచ్చి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. శివాలయశీలో నిత్యం ధూప ధూప నైవేద్యాలు అందించాలన్న సదుద్దేశంతో ముందుకు రావడం ఆనందదాయకం అంటూ భక్తులు వారి అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. ఇక్కడ శివుడు రామలింగేశ్వరుడిగా కొలువై భక్తుల కోర్కెలు తీరుస్తున్నాడు.రామాయణ నేపథ్యం లో లంకా దహనం తర్వాత రావణ బ్రహ్మను చంపిన పాపం పోగొట్టుకోవడానికి, రాముడు శివలింగాన్ని ప్రతిష్ఠించి, పూజించాడని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాలు శివభక్తికి, పాప విముక్తికి ప్రతీకలు. రాముడు ప్రతిష్ఠించిన శివలింగాకి చాలా ప్రాముఖ్యత ఉంది. ఉగాది పండగ రోజు...టేక్మాల్ శివారులోని రామలింగేశ్వర గుట్టపై ఈ ఆలయంలో రామలింగేశ్వర స్వామిగా శివుడు, పార్వతీ దేవి కొలువై ఉన్నారు. ప్రతి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్సవాన్ని నిర్వహిస్తారు. సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు గ్రామాల నుంచి పురవీధుల గుండా జాతర బండ్లను అలంకరించి ఊరేగింపుగా డప్పు చప్పులతో ఆటపాటలతో ఆలయం ముందున్న మర్రి చెట్టు వరకు వచ్చి చుట్టూ ప్రదర్శనలు చేస్తారు. కోరిన కోరికలు నెరవేర్చు స్వామి అంటూ వేడుకుంటారు. చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు భక్తులు ఆలయ అభివృద్ధికి సహకరించి రామలింగేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని అభివృద్ధి కమిటీ పిలుపునిస్తోంది. జీవనయానంలో మానసిక ప్రశాంతత కోల్పోయిన వారు, వ్యసనాలతో బాధపడేవారు , అనారోగ్య సమస్యలతో సుతమతమవుతున్న వారు సైతం స్వచ్ఛమైన గాలి దొరికె ఆధ్యాత్మిక క్షేత్రం లోని సేవకు చెరువు కావాలన్నారు. ఎక్కడ దొరకని ప్రశాంతత ఆధ్యాత్మిక ఆలయాల్లో లభిస్తుందని వేద పండితులు చెబుతున్నారు. మానసిక ప్రశాంతత ఆలయాలుగా అభివృద్ధి చెందితే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు తమ తమ సమయాన్ని కేటాయించి ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కమిటీ పిలుపునిస్తోంది.



## హాట్ హాట్ ఫోజులతో.. కవ్విస్తున్న కయదు లోహర్..




# ఆసక్తికరంగా 'కటూలన్' ఫస్ట్ గ్లింప్స్

### 'మార్కో' టీం నుంచి మరో క్రేజీ థ్రిల్లర్..

మలయాళ స్టార్ హీరో ఆంటోనీ వర్గీస్ పెపే కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త యాక్షన్ థ్రిల్లర్ 'కటాలన్'. 'మార్కో' వంటి భారీ యాక్షన్ సినిమాను అందించిన క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. పాల్ జార్జ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ సినిమాలో ఆంటోని వర్గీస్ ఎనుగు దంతాలు అక్రమ రవాణ చేసే స్మగ్లర్‌గా కనిపించబోతున్నాడు. ఇందులో మన టాలీవుడ్ నటుడు సునీల్ మరియు 'వేట్టయన్' ఫేమ్ దుషారా విజయన్ కీలక పాత్రల్లో నటిస్తుండటం విశేషం. ఈ చిత్రం సమ్మర్ కానుకగా మే నెలలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.




# వింటేజ్ పవర్‌స్టార్‌ని చూస్తారు

'పవన్‌కల్యాణ్ సినిమా అనగానే కథ కూడా వినకుండా ఓకే చెప్పాను. ఇండస్ట్రీకి వచ్చిన నాటి నుంచి పవన్ స్టార్‌డమ్ గురించీ, పవనిజం గురించి వింటూవుండేదాన్ని. ఆయనతో ఒక్క సినిమా అయినా చేయాలని కలలు కనేదాన్ని. 'ఉస్తాద్ భగత్‌సింగ్'తో నా కల నిజమైంది' అంటూ ఆనందం వెలిబుచ్చింది నటి రాశీఖన్నా. పవన్‌కల్యాణ్‌కి జోడీగా ఆమె నటించిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ఈ సందర్భంగా సోమవారం రాశీఖన్నా మీడియాతో ముచ్చటించింది."గబ్బర్‌సింగ్' లాగే ఇది కూడా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. ఇదొక ఫ్యామిలీ సినిమా. ఇందులో వింటేజ్ పవర్‌స్టార్‌ని చూస్తారు. ఇందులో నా పాత్ర పేరు శ్లోక. మోడరన్ అమ్మాయి. కథలో ప్రాధానత్య ఉన్న పాత్ర. దర్శకుడు హరీశ్‌శంకర్ ఈ సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఆయన చాలా స్మార్ట్. మాస్ పల్స్ తెలిసిన డైరెక్టర్. సాధారణంగా 120రోజులు పట్టే షూటింగ్‌ని కేవలం 40 రోజుల్లో పూర్తి చేశారు. సరిగ్గా నిద్ర కూడా పోకుండా ఈ సినిమాకోసం కష్టపడ్డారు. లొకేషన్లోనే డైలాగులు కూడా రాసిచ్చేవారు. వృత్తిపట్ల ఆయనలోని అంకితభావం నన్నెంతో ఆకర్షించింది.మేం కూడా పవన్‌కల్యాణ్ టైమింగ్స్‌కి అనుగుణంగా పగలు రాత్రి తేడా లేకుండా కొన్నిసార్లు 24గంటల షిఫ్టులు పనిచేశాం' అని తెలిపింది రాశీఖన్నా. శ్రీలీల కాంబినేషన్ సీన్స్ తనకు లేవని, ప్రతి పాత్రా దేనికదే ప్రత్యేకంగా ఉంటుందని, మైత్రీ అధినేతలు నవీన్, రవిశంకర్ సినిమాకోసం ప్రాణం పెట్టే నిర్మాతలని, బడ్జెట్ విషయంలో రాజీ పడరని, ఈ సంస్థలో మళ్లీ మళ్లీ సినిమాలు చేయాలనుందని ఆశాభవం వ్యక్తం చేసింది రాశీఖన్నా.




# ప్రభాస్ ..ఫౌజీ దసరాకు పక్కా

### శరవేగంగా సాగుతున్న షూటింగ్

ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రెబల్ స్టార్ ప్రభాస్ .. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. అందులో హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిస్టారికల్ వార్ డ్రామా 'ఫౌజీ' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను ఈ ఏడాది దసరాకు రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. అయితే, అనుకున్న సమయానికి షూటింగ్ ఫినిష్ అవడం కష్టమని, ఫలితంగా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఏది ఏమైనా సరే ఈ చిత్రాన్నివిజయదశమి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ గట్టిగా ఫిక్స్ అయ్యారట. దసరా సీజన్ టాలీవుడ్‌లో అతిపెద్ద సినిమాలకు కలిసొచ్చే సమయం కావడంతో, ఆ లోపే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు హను రాఘవపూడి విజన్‌పై పూర్తి నమ్మకంతో ఉన్న మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ, ఆయనకు పూర్తిగా 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చినట్లు తెలుస్తోంది. టెక్నికల్ వాల్యూస్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అనుకున్న సమయానికి అవుట్‌పుట్ తీసుకురావడమే లక్ష్యంగా టీమ్ పనిచేస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ ఏడాది జూలై లేదా ఆగస్టు లోపు షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంతో ఇమాన్వీ హీరోయిన్‌గా టాలీవుడ్‌కి పరిచయం అవుతోంది. మొత్తంగా.. ఈ సినిమాతో ప్రభాస్ మరోసారి పాన్ ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

# వివాదంలో సర్కే చునర్ తేరీ సాంగ్




కన్నడ నటుడు ధ్రువ సర్జా కథానాయకుడిగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్-ఇండియా చిత్రం 'ఐఆ: ది డెవిల్' భారీ వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలోని 'సర్కే చునర్ తేరి సర్కే' అనే స్పెషల్ సాంగ్ అశ్లీలంగా ఉందంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ పాటపై నిషేధం విధించాలని కోరుతూ ముంబైకి చెందిన ప్రముఖ న్యాయవాది వినీత్ జిందాల్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌తో పాటు సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేశాడు. ఈ పాటలోని సాహిత్యం మరియు దృశ్యాలు అత్యంత అశ్లీలంగా, అసభ్యకరంగా ఉన్నాయని, ముఖ్యంగా మైనర్లకు హాని కలిగించే విధంగా ఉన్నాయని జిందాల్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. యూట్యూబ్ మరియు ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో విచ్చలవిడిగా ప్రచారంలో ఉన్న ఈ పాట, పబ్లిక్ డెన్సీని దెబ్బతీసేలా ఉందని ఆరోపించారు. ఈ పాటలో ఉపయోగించిన పదజాలం మరియు నృత్య రీతులు రెచ్చగొట్టేలా ఉన్నాయని, ఇది సమాజంలో అసభ్యతను ప్రోత్సహిస్తుందని జిందాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాటకు సాహిత్యం రాసిన రాకీబ్ ఆలం, దర్శకుడు ప్రేమ్, సంగీత దర్శకుడు అర్జున్ జన్య మరియు గాయని మంగ్లీ వంటి వారిని కూడా ఈ ఫిర్యాదులో ప్రస్తావించాడు. ఇప్పటికే ఈ అంశంపై ఢిల్లీ పోలీస్ సైబర్ సెల్‌లో కూడా విడిగా క్రిమినల్ ఫిర్యాదు నమోదైందని, పిల్లల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి ఈ పాటను వెంటనే తొలగించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.

# ఆసక్తికరంగా విశ్వనాథ్ అండ్ సన్స్ టీజర్




నువ్వు ఒక్క చిటికేస్తే నీ వయసు అబ్బాయిలు చాలా మంది ఇలా వచ్చి పడిపోతారని సూర్య చెప్పడం.. కావాలంటే ఇంకో నాలుగు చిటికెలేస్తా. నువ్వు పడు చాలు' అంటూ మమిత క్యూట్‌గా బదులివ్వడం విశ్వనాథ్ అండ్ సన్స్' మూవీ టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. ఇప్పుడు ఇదే ట్రెండ్ అవుతోంది. మనం గొప్ప అనుకున్న ప్రతిసారీ మనకన్నా గొప్పోడు ఒకడుంటాడని దేవుడు గుర్తు చేస్తాడు అంటున్నారు కథానాయకుడు సూర్య. ఇప్పుడాయన నుంచి రానున్న తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. వెంకీ అట్లూరి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. మమితా బైజు కథానాయిక. ఈ చిత్రం జులైలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. 'సంజయ్ విశ్వనాథ్ గతంలో ఎన్నో పిస్టల్ కాంపిటేషన్స్‌లో గెలిచారు. కానీ, ఇప్పుడు వేరు. కంటి చూపుకి 20ల్లో ఉన్న ఫిట్‌నెస్ 40 దాటాక ఉండదు' అనే డైలాగ్‌తో సూర్య పాత్రను పరిచయం చేస్తూ టీజర్ సాగిన తీరు ఆద్యంతం అలరించింది. దీంట్లో మ్యాడీగా మమితా బైజు చేసిన సందడి ఆకట్టుకుంది. ఆమె వయసులో తనకంటే 20ఏళ్లు పెద్దవాడైన హీరోపై మనసు పారేసుకోవడం.. ఈ ఇద్దరి మధ్య సాగే విభిన్నమైన ప్రేమకథ ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు ఈ ప్రచార చిత్రాన్ని బట్టి అర్థమవుతోంది. ఆఖర్లో '

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365